వ్యాసాలు

# మంచిమాట - మంచిబాట



సి. ఉమాదేవి

వ్యాస సంకలనం

# మంచిమాట-మంచిబాట

## వ్యాస సంకలనం

సి. ఉమాదేవి

# మంచిమాట-మంచిబాట

## వ్యాస సంకలనం

సి. ఉమాదేవి

జె.వి. పబ్లిషర్స్
హైదరాబాద్

Manchi Mata-Manchi Bata
(Vyasalu)
By
C. Umadevi

First Published: 2014

© Author

C. Uma devi
Ph: 98858 09250
umadevi4769@gmail.com

Copies: 500

Rs. 100/-

*Cover design:*
**Krishna Ashok**
Ph: 95422 31998

*Printed at:*
**Himalaya Graphics**
Chikkadpally, Hyderabad.
Ph: 66100227, 65552357

*for Copies:*
All Major Book Shops

# ఒక్క క్షణం!

**మ**నిషి అంటే మానవత్వానికి చిరునామా అని చెప్పే మా అమ్మమ్మ మాటలకు చిన్నప్పుడే ప్రభావితమైన నేను ఆ మాటల సుగంధాన్ని నా భావాలకు మిళితం చేసి నాతోపాటు పెరగనిచ్చాను. చదువు, తరువాత వివాహం, వెన్నంటిన కుటుంబ బాధ్యతలు, ఆ తరువాత విద్యాసంస్థను ప్రారంభించి దానికే అంకితమవడం! మరి రచనలు? మనసు స్పందించినపుడు అక్షరానికి అల్లుకుపోవడమే! ఆ అక్షరార్చనే కవితలు, వ్యాసాలు, కథలు, నవలలు, సమీక్షలుగా రూపుదిద్దుకోనారంభించాయి. నా రచనలను ప్రచురించిన పత్రికా సంపాదకులందరికీ మనసా నమామి. రాశిలో కవితల సంఖ్య గణనీయం కాదు. అయితే నాకు వచ్చిన అవార్డులు మాత్రం కవితలదే! 'అమ్మతనం' కవితకు డా॥ పోతుకూచి సాహితీ అవార్డు, 'మానవతకు చిరునామా' కవితకు ఎక్స్ రే అవార్డు, ఆంధ్రప్రభ – ఆరాధన సంయుక్తంగా నిర్వహించిన కవితల పోటీలో 'మనిషి నిర్వచనం' కవితకు బహుమతి.

తన వృత్తిలో తాను నిమగ్నమైనా, సాహిత్యపరంగా నాకు ప్రేరణ కలిగించే మా శ్రీవారు డా॥ సి. ఈశ్వరరెడ్డిగారు (విశ్రాంత ప్రొఫెసర్), కథలు చదవలేక పోయినా, నువ్వు చదువు నేను వింటాననే మనవడు చింటు (రాజశేఖరరెడ్డి), అమ్మమ్మా నాకోసం ఇంగ్లీష్‌లో రాయవూ అని అడిగే మనవరాలు అవని, సత్య, యం. శ్రీనివాస్, శశి, బి. శ్రీనివాస్ ఈ పుస్తకాల ప్రచురణకు ప్రోత్సాహం అందించినవారే. నా తొలి రచనలన్నీ ఎంతో ఇష్టంగా ఆశీర్వదించిన అమ్మ సరస్వతీదేవి, నాన్న బి. నారాయణరెడ్డిగారు భౌతికంగా దూరమైనా గుండెలోనే గూడుకట్టుకున్న వారి ఆశీస్సులు ప్రాతఃస్మరణీయమే!

పుస్తకానికి చక్కటి ముఖచిత్రాన్నందించిన శ్రీకృష్ణ అశోక్, డి.టి.పి., ప్రింటింగ్ చేయించిన జ్యోతివలబోజు 'జె.వి. పబ్లిషర్స్'వారు, అన్నిటినీ మించి నా రచనలు చదివి తమ స్పందన తెలియచేసే పాఠకులు, రచయితలు, రచయిత్రులు అందరూ ఈ పుస్తకం రూపుదిద్దుకోవడంలో నాకు ప్రేరణ కలిగించినవారే. ఇక అక్షరబాటలోకి అడుగుపెట్టండి మరి...

**– సి. ఉమాదేవి**

# విషయసూచిక


| | |
|---|---|
| మనసున మనసై | 11 |
| జీతాలుకాదు జీవితాలు పంచుకోవాలి | 14 |
| సంబరాన్ని పంచేవే పండుగలు | 17 |
| ఆమె ఎందులో తక్కువ? | 19 |
| ఆడదే వంటచెయ్యాలా? | 22 |
| ఆంధ్రప్రదేశ్ – మహిళల స్థితిగతులు | 24 |
| ఇంటిని చక్కగా తీర్చిదిద్దుకోవాలంటే..? | 29 |
| ఇల్లు చూడు – ఇంటీరియర్ చూడు | 33 |
| మీరు డ్రైవ్ చేస్తారా? | 35 |
| అరువు సొమ్ము బరువు చేటే! | 37 |
| షాపింగ్ మెలకువలు | 39 |
| వంటింట్లో అష్టావధానం | 42 |
| పొదుపే పెద్ద మదుపు | 44 |
| ఆడపిల్ల 'ఆడ'పిల్లేనా?! | 47 |
| అమ్మ అన్నది, అంత మంచిది, అమ్మ ఒక్కతే! | 49 |
| వందనం | 51 |
| డైట్ ప్లాన్‌తో సన్నబడొచ్చా? | 53 |
| ఫాల్స్ ప్రిస్టేజితో పాట్లు తప్పవు | 55 |
| పెళ్లి ఏదైతేనేం ప్రేమ ముఖ్యం పెళ్లికి మానసిక పరిణితి ముఖ్యం | 57 |
| శుభ'లగ్నం' కావాలి... | 59 |
| పుట్టినరోజు పండుగ | 61 |
| అనుమానం పెనుభూతం | 63 |
| మహిళలే మారాలి | 65 |
| భార్యాభర్తల నడుమ ప్రేమ కన్నా సిన్సియారిటీ మిన్న! | 68 |
| పెళ్లి ఖర్చు నియంత్రించలేమా? | 71 |

గృహనిర్మాణంలో గృహిణి పాత్ర 73
అందుబాటులో ఆన్‌లైన్ షాపింగ్ 77
అత్తవారింట సర్దుకుపోవలసింది కొత్తకోడలేనా? 79
వంటకు వంకలు పెడ్తున్నారా? 82
ఇంటిపనికీ ప్లానింగ్ అవసరమే! 84
పెళ్లికి ఆడంబరాలు అవసరమా? 86
పొదుపు పొదరిల్లే సుఖమూ, శాంతీ 89
మీ గుప్పిట్లోనే మీ ఆరోగ్యం 91
అమ్మానాన్నలే పిల్లలైన వేళ... 94
వృద్ధాప్యం వ్యాపకాలకు వృద్ధి కాలం 96
మానసికంగా బాధించడమూ హింసే! 99
వార్ధక్యం వరం కావాలి 101
తండ్రికి నజరానా! 103
పదహారు దాటితే పిల్లలు కారు... స్నేహితులు! 105
పిల్లల్ని బడికి మానసికంగా సిద్ధం చేయండి 107
బాల్యం ఒంటరిదవుతోందా? 110
బొమ్మలే పిల్లల తొలిగురువులు 113
మీ పిల్లలు మిమ్మల్ని శాసిస్తున్నారా? 115
పిల్లలకు ప్రత్యేకమైన ఛానెల్ ఉండాలి! 117
శిక్షణ శిక్ష కాకూడదు! 120
వాళ్లూ... ఎదిగారు! 123
పిల్లల మనసెరిగి ప్రవర్తించాలి 125
సెలవులు ఆటపాటలకు నెలవులు 128
పిల్లల పెంపకంలో బాధ్యత కుటుంబంలో అందరిదీ 132
వ్యక్తిత్వం పసితనంలోనే వికసించాలి 134
పసిబొమ్మల్ని మనమే మలచుకుందాం! 136
అలసట తీర్చే ఆటవిడుపు 138

| | |
|---|---|
| సెలవులు.. సంస్కారపు సెలవులు! | 140 |
| ఇదో విషసంస్కృతి | 143 |
| పెద్దల ఆవేశాలకు బలయ్యేది పిల్లలే! | 146 |
| పనిపిల్లలూ పసిపిల్లలే! | 149 |
| పసిమనసులు | 151 |
| నెట్ నేస్తం.. ఆదమరిస్తే ప్రమాదం | 153 |
| పిల్లల మాటలు చేతలు కనిపెట్టాలి | 155 |
| టీనేజ్‌కి సహకరించాలి | 157 |
| పిల్లలకు తల్లే నిజమైన కౌన్సిలర్! | 160 |
| పిల్లలే పెద్దదిక్కు కావాలి | 163 |
| మనల్నిబట్టే మన పిల్లలు | 165 |
| మీ పిల్లలను స్కూలులో చేర్పిస్తున్నారా? | 167 |
| పసిపిల్లలపై భారం మోపద్దు | 169 |
| బాల్యం భావితరానికి పూలబాట | 173 |
| ఒడినుంచి బడికి | 176 |
| రోజులో కొద్దిసేపైనా ఇలా ఉందాం! | 178 |
| పసిజీవితాలకు మసి పూయొద్దు! | 180 |
| పరీక్షలొస్తే పెద్దలకూ అవస్థే! | 182 |
| పరీక్షల సీజనొచ్చింది! | 184 |
| సిలబస్... బూచి కాదు | 186 |
| మీరు పిల్లల మాట వింటారా? | 189 |
| అనుకోనివి ఎదురైతే... | 192 |
| సాహిత్యం ఎందుకు చదవాలి? | 195 |
| జీవనయానం | 199 |
| జీవించడమూ కళే! | 201 |
| నిర్భయంగా మాట్లాడటం నేర్చుకోండి | 204 |
| ప్రేమించు ప్రేమకై.. | 206 |

పరామర్శ నొప్పించకూడదు 208
రిలాక్స్... రిలాక్స్... 210
మానవత్వం ఎక్కడ? 212
పరిష్కారం కోసం సమస్యలు ఆగవు 214
బతుకు భాష కాదు... మనసు భాష కావాలి 216
మృదుభాషణం మంచి భూషణం 218
నెగటివ్ థింకింగ్‌తో కుంచించుకుపోతున్న విజయావకాశాలు 220
ఏది ప్లస్... ఏది మైనస్ 222
ఆత్మహత్యలు ఆపగలం 224
వాక్పటిమే మార్కెటింగ్‌కు మార్గం 226
ర్యాగింగ్‌ను అరికట్టలేమా? 228
సినిమా గెలవాలి కానీ ప్రేక్షకుడు ఓడిపోకూడదు 230
రాయాలంటే... ముందు నేర్చుకోవాలి 232
మీరూ... మాట్లాడగలరు! 234
కమ్యూనికేషన్ స్కిల్స్ ఆధునికయుగంలో అనివార్యం 236
పరిచయాలు పరిమళించాలి 238
మరపురాని అరకులోయ 240
బ్లాగున్నారా? 243
మసకబారిన అనుబంధాలు 245
మాటే మంత్రము 247
**The Incident I can not forget!**
**Grand daughter's Homework** 249
**Hi, Avni, How are you?** 251
**I am booked!** 252
**Telugu Penscape** 254

# మనసున మనసై

పెళ్లిబంధం ఇద్దరినీ ఒక్కటి చేస్తుంది. అయితే ఇద్దరి వ్యక్తిత్వాలు వేరుకావచ్చు. ఆలోచనా సరళిలో వైవిధ్యం ఉండొచ్చు. ఆచార వ్యవహారాలూ ఏవెలా ఉన్నా భార్యాభర్తల బంధంతో ముడిపడ్డ వారిద్దరి మాట, బాట ఒకటే అంటూ వేదోచ్చారణల నడుమ వధూవరులతో పాటు అందరూ కోరుకుంటారు. తదనుగుణంగానే పెద్దలు ఆశీర్వదిస్తారు.

దాంపత్యపు తొలినాళ్లలో ఒకరికోసం ఒకరు చేసే ఏ చిన్న పనైనా ఎంతో సుందరంగా అనిపిస్తుంది. ఒకరి మాటలు మరొకరికి మధురమనిపిస్తాయి. ఆనందమే తప్ప ఆవేశాలు ఉండవు. 'నీవు లేక నేను లేను', 'నీ మాటే నా మాటై' అంటూ యుగళగీతాలు వినిపిస్తాయి. కాని కాలక్రమేణా ఒకరికొకరు అర్థమయ్యే సమయంలో దగ్గరవ్వాల్సింది పోయి కొన్ని జంటలు దూరమవుతుంటాయి. ఈ పరిణామానికి ఒక్కొక్కసారి కుటుంబసభ్యులపైనే నెపం పడుతుంది. అర్థం చేసుకోవాల్సిన చోట అపార్థం చేసుకోవడం, ఎవరి అహాన్ని వారు తృప్తి పర్చుకోవడం కోసం ఒకరి కుటుంబాలను ఒకరు కించపర్చడం, నువ్వెక్కువా? నేను తక్కువా అని ఒకరినొకరు వేలెత్తి చూపుకోవడం వంటివన్నీ దాంపత్యపు తూకాన్ని అటునిటు చేసేవే. హెచ్చుతగ్గుల బేరీజుతో ఒకే గూటిలో వున్నా మనసులు దూరమైన మనుషులైపోతుంటారు. భర్త జీతం తక్కువ కావచ్చు, భార్య భర్త కంటే ఎక్కువే చదివుండొచ్చు. డబ్బులు, డిగ్రీలు దాంపత్యాన్ని నడిపించవు. తారతమ్యాలు లేని దాంపత్యమే విడిపోయే ఆస్కారాన్ని తగ్గిస్తుంది. పైగా పటిష్టమైన కాపురానికి పునాది వేస్తుంది.

భార్యలో కాని భర్తలో కాని ఆమోదించలేని లక్షణాలుండొచ్చు. ఇది సహజమే. ఎవరూ పరిపూర్ణులు కారు. లోపాలు లేని వారుండరు. నేను కోరుకున్న లక్షణాలు నీలో లేవని భర్త, నేను ఆశించిన గుణాలు నీకు లేవని భార్య తప్పుల జాబితా తయారుచేస్తుంటే జాబితా పెరగడంతోపాటు ఇరువురి నడుమ సహకారం

కరవై మమకారం తన ఉనికిని కోల్పోతుంది. దాంతో పాటు సంసారంలోని మధురిమ నిష్క్రమిస్తుంది.

సరే! సమస్య మొలకెత్తింది. దానికి మూతి విరుపులు, పెడసరపు మాటలు ఎరువుగా వేస్తే సమస్య కాస్తా మానవుతుంది. సమస్యకు బీజమెక్కడుందో కనుక్కోవాలి. పరిష్కార దిశగా ఆలోచన సాగాలి. విభిన్న వ్యక్తిత్వాల నడుమ, విరుద్ధ మనస్తత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు తప్పనిసరిగా వస్తాయి. ఒకరిపట్ల ఒకరికి సదవగాహన పెరగాలి కాని అపార్థాల సెగలు, అసమ్మతి పొగలు రేగకూడదు. ఒకరినొకరు సరిదిద్దాలనే తాపత్రయంలో విపరీతమైన విమర్శలు చేసినా, ముఖం, శరీరాకృతిపై నొప్పించే ఛలోక్తులు, నీది నాది అంటూ డబ్బును ఎవరికి వారు కావిలించుకోవడం కాసేపు నవ్వు పుట్టిస్తాయి కాని క్రమేణా మనసులను గాయపరుస్తాయి. అభినందించి వ్యక్తిత్వాన్ని ఉన్నతీకరించాలి గాని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకూడదు. స్నేహపూర్వకంగా ఒకరినొకరు సరిదిద్దుకోవాలి. ఇద్దరిలో ఎవరు పొరబాటు చేసినా ఒప్పుకోవడంలో తప్పు లేదు. ఇద్దరం ఒకటే అన్న చోట చిన్నతనము లేదు. అలిగి పంతాలకు పోవడం లేదా చికాకు పడుతూ అవతలివారికి చిరాకు కలిగించడం దాంపత్య బంధాన్ని గుల్లబారుస్తుంది. జీవితాన్ని నైరాశ్యపు దిశకు నెట్టుతుంది. భార్యాభర్తల నడుమ వాదోపవాదాలు నిశ్చల తటాకంలో వేడినీటి బుగ్గలు. ఇవే తుపాను వీచికలై సంసారనౌకకు సునామీ దాడులవుతాయి. కాపురంలో ఆలుమగల నడుమ రాజీ ధోరణి లేకపోతే సంసారం శోభిల్లదు.

ఇక మరికొందరుంటారు. వీరికి చుట్టూ అందరూ ఉన్నపుడు వీరావేశం పుడుతుంది. వారందరి ముందు వీరిరువురు ఒకరిపై నొకరు విమర్శలు చేసుకుంటూ ఒకరి లోపాలను మరొకరు తమ ఎదుట ఉన్నవారికి విశదపరుస్తుంటారు. ఇంటికొచ్చినవారికి వినోదాన్ని ఉచితంగా పంచుతారు. ఈ ధోరణి నిస్సందేహంగా హేయమైనదే. ఒకరి అభిమానాన్ని ఒకరు గాయపర్చినట్టే. ఇలాంటి ప్రవర్తన ఎవరిలో ఉన్నా వదిలెయ్యాలి. 'అబ్బో! ఆమె మాట జవదాటడు' అనుకున్నా, 'భర్తంటే ఆమె గజగజ వణుకుతుంది' అనుకున్నా సంసారంలో సరిగమల శృతి తప్పినట్టే. పరస్పరం గౌరవించుకోవడం, సహకరించు కోవడం కాపురంలో తృప్తి నింపుతాయి. అలా కాక అందరి ముందు ఒకరినొకరు చిన్నబుచ్చుకుంటే చూసేవారికి, వినేవారికి మనదొక వినోద కథ అవుతుంది.

కోపతాపాలు మానవులు ఎవరికైనా సహజం. భార్యాభర్తలు అందుకు

అతీతులు కారు. ఒకరి కోపాన్ని మరొకరిపై తీర్చుకునే విధంగా ప్రవర్తించడం ఇద్దరికీ క్షేమకరం కానేరదు. అందులో ఎవరు సమిధగా మారినా నష్టం మాత్రం ఇద్దరిదీ! పిల్లలు, పెద్దలు, స్నేహితులు అందరూ మన జీవనసరళిని మెచ్చుకోవాలి. ప్రతి జంట కొత్త జంటలకు ఆచరించదగ్గ చక్కటి ఉదాహరణగా నిలవాలి. ఉద్యోగంలో తేడాలు, జీతాలలో హెచ్చుతగ్గులు వంటివన్నీ బయటి ప్రపంచంలో పోటీకైతే సబబే. అదీ భార్యాభర్తలైతే ఒకరి ఉన్నతికి మరొకరు గర్వపడాలి. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవిస్తూ బంధాన్ని దృఢపర్చుకోవాలి. ఒకరికొకరు ఉన్నామన్న భావన నిత్య చలివేంద్రమే. జీవితకాలం సర్దుబాటు వివాహం అని విసుక్కోక సంసారరథాన్ని అటునిటు ఒరగకుండా సమతూకంలో నిలబెట్టి నడిపే భార్యాభర్తలే నిజమైన దంపతులు.

*(ఆంధ్రభూమి ప్రియదర్శిని, 8.11.2009)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manchi+Mata+Manchi+Bata**

* * *